ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 200 బుధవారం 13 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# జగన్‌కు జై కొట్టింది.. సోషల్ మీడియా ట్రోలింగుకు బలైంది..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 12):** సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత.. అది మనిషి జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అనేక వ్యవస్థలు, చివరికి దేశాలపై కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉంటోంది.ఇటీవల మాల్దీవుల మంత్రులు ఏవో వ్యాఖ్యలు చేశారని అనే యాష్ ట్యాగ్ ట్రెండ్ ఎంతటి ప్రభావాన్ని చూపించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. భారతీయులు ఆన్ లైన్ లో ఆ యాష్ ట్యాగ్ ట్రెండ్ ద్వారా ఏకంగా మాల్దీవుల ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. ఆర్థికంగా దివాలా తీయించారు. ఈ చిన్న ఉదాహరణ చాలు సోషల్ మీడియా ప్రభావం ఏ స్థాయిలో ఉందో చెప్పేందుకు. అలాంటి సోషల్ మీడియా దెబ్బకు ఏపీకి చెందిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. చదువుతుంటే విస్మయం అనిపిస్తున్నప్పటికీ ఇది ముమ్మాటికి నిజం."నాకు ఇంటి పట్టా వచ్చింది. అమ్మ ఒడి అందుతోంది. ఇంకా చాలా పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని" ఏపీకి చెందిన గీతాంజలి అనే అమ్మాయి సోషల్ మీడియాలో ఇటీవల ఒక వీడియో పోస్ట్ చేసింది. తనే లబ్ధిదారు కావడంతో ఆ విషయాన్ని చాలా ఉత్సాహంగా చెప్పింది. అయితే దీనిని వైసిపి తనకు అనుకూలంగా ప్రచారం చేసుకోగా.. ఓ పార్టీ వ్యతిరేకంగా కామెంట్లు చేయడం మొదలుపెట్టింది. ఓ పార్టీ అనుకూల నెటిజన్లు ఆమెపై వ్యతిరేకంగా కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. ఆ కామెంట్లు తన వ్యక్తిగత జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయడంతో గీతాంజలి ఆత్మ న్యూనతకు గురైంది. తట్టుకోలేక రెండు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి తరలించారు. రెండు రోజులపాటు ఆసుపత్రిలో ఆమె చికిత్స పొంది సోమవారం మృతి చెందింది.. దీంతో సోషల్ మీడియాలో అనే యాష్ ట్యాగ్ లతో వైసిపి అనుకూల నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఆమెకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన గీతాంజలి స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి. తెనాలి ప్రాంతంలో ఆమె తన కుటుంబంతో నివసిస్తోంది. ఆమెది పేద కుటుంబం. పైగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. గతంలో ఆమె కుటుంబం ఒక పూరి గుడిసెలో నివాసం ఉండేదట. ఇటీవల ప్రభుత్వం ఒక ఇంటి పట్టాను మంజూరు చేసింది. ఆ ప్రాంతంలో జరిగిన ఒక కార్యక్రమంలో అక్కడి అధికార పార్టీ నాయకులు ఆమెకు పట్టా అందించారు. ఇంటి పట్టా అందుకున్న తర్వాత గీతాంజలి ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా గీతాంజలి మీడియాతో మాట్లాడింది.. తన ఇంటి కలను వైసిపి ప్రభుత్వం నిజం చేసిందని హర్షం వ్యక్తం చేసింది. తన పిల్లలకు అమ్మ ఒడి అందుతోందనిగర్వంగా చెప్పింది. ఇతర పథకాలు కూడా వర్తిస్తున్నాయని చెప్పింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో తెగ చక్కర్లు కొట్టింది. వైసిపి అనుకూల సోషల్ మీడియా విభాగాలు ఈ వీడియోను తెగ ప్రచారం చేశాయి. ఈ వీడియోకి వ్యతిరేకంగా ఓ పార్టీ అనుకూల నెటిజన్లు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. గీతాంజలి కి ప్రతికూలంగా వ్యాఖ్యలు చేశారు.అయితే ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ గీతాంజలి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూసింది. ఓ వర్గం పార్టీ నాయకులు, అనుకూల నెటిజన్ల కామెంట్ల వల్లే గీతాంజలి మృతి చెందిందని వైసిపి మద్దతుదారులు అంటున్నారు. గీతాంజలి మరణం వల్ల ఆమె పిల్లలు తల్లి ప్రేమకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆమె మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారు. కారణాలు ఎలా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో వేధింపుల వల్ల గృహిణి అర్ధాంతరంగా ప్రాణం కోల్పోయింది. కేవలం గీతాంజలి మాత్రమే కాదు సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది ఆకతాయిలు మార్ఫింగ్ వీడియోలు రూపొందించి పోస్ట్ చేస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారు.. సోషల్ మీడియా పై నిఘా లేకపోవడంతో ఇష్టానుసారంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు.. దీని నివారణకు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఉపయోగం లేకుండా పోతున్నది.

# జగన్‌ను వెంటాడుతున్న మోడీ భయం..!!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 12):** చివరి ఆఖరి సిద్ధం సభను ఇటీవల వైసీపీ భారీ ఎత్తున నిర్వహించింది. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలో నాలుగో సిద్ధం సభను నిర్వహించగా ఎన్నికలు దాదాపు నెల రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో ఈ సభ సక్సెస్ వైసీపీ కి కొత్త ఉత్సాహం ఇచ్చింది.ఈ సభలో సీఎం జగన్ గంటా పదినిమిషాల పాటు ప్రసంగించారు. ఇందులో ఆయన ఎక్కువగా చంద్రబాబుని లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. బీజేపీ కొత్తగా కూటమిలో చేరింది. ఆ పార్టీ జాతీయ స్థాయిలో అధికారంలో ఉంది. బీజేపీ చేరికతో రాజకీయంగా ఎన్నో మార్పులు వస్తాయని అంతా అంచనా వేస్తున్న క్రమంలో జగన్ మాత్రం బీజేపీ ని పల్లెత్తు మాట అనకుండా సొంతం పక్కన పడేశారు. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారు అని ఆయన్ను ఎద్దేవా చేశారు తప్ప బీజేపీని ఏమీ అనలేదు. ఇక ఆయన తన సోదరి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్పార్టీ పేరు కూడా ఎత్తడానికి ఇష్టపడలేదు. షర్మిళ ఊసు అసలు లేనే లేదు. కానీ చంద్రబాబు జేబులో మరో పార్టీ ఉందని చెప్పడం ద్వారా పరోక్షంగా విమర్శలు గుప్పించినట్లయింది. దాదాపు 80శాతం చంద్రబాబుని.. పరో పది శాతం పవన్ కల్యాణ్ ని విమర్శించినట్లుగా మనం భావించవచ్చు. అయితే జగన్ బీజేపీని ఎందుకు విమర్శించలేదు అనేది అందరికీ కలిగే సందేహం. బీజేపీ తో టీడీపీ పొత్తు ప్రకటించిన తర్వాత జరిగిన తొలిసభ ఇది. కానీ జగన్ చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించారు అని విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీని ఎందుకు అనలేదు అంటే ఆ అవసరం లేదని పేర్కొంటున్నారు. ఏపీలో బీజేపీ పెద్దగా లేదు. ఆ పార్టీని విమర్శించినా పెద్దగా ఉపయోగం ఉండదు. కాషాయ పార్టీని పక్కన పెట్టడం వల్ల అనేత ఇతర రాజకీయ వ్యూహాలు కూడా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు.

# 14 ఏళ్లలో చరిత్ర సృష్టించిన సీఎం జగన్..!



**ఆంధ్ర ప్రగతి/తాడేపల్లి(మార్చి 12):** ఆంధ్ర చరిత్రలో వైసిపిపార్టీ ఇప్పటివరకు ఎలాంటి చరిత్రలను సైతం సృష్టించిందో చెప్పాల్సిన పనిలేదు.. కేవలం ఒక్కడితోనే మొదలై కోట్ల మంది కార్యకర్తలకు సమూహంగా మారింది వైసిపి పార్టీ..ముఖ్యంగా అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్పార్టీ నుంచి బయటికి వచ్చి ఒక బ్రాండ్‌ను సృష్టించుకున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి.. రోజు రోజుకి వైసిపిపార్టీ ఇవ్వవా పెరుగుతూనే ఉంది ఈ పార్టీ పెట్టిన 9 ఏళ్ల తర్వాత వైసిపిపార్టీ అధికారంలోకి వచ్చింది.. ఆ తొమ్మిదేళ్లు కూడా ఆయన ఎక్కడ భయపడకుండా వెనక్కి తగ్గకుండా ప్రజలలోనే మమేకమవుతూ ముందుకు వెళుతున్నారు.ఎన్నో పార్టీలు కలిసి వచ్చిన కేవలం ప్రజల వెంటే నడిచారు సీఎం జగన్ ఏపీలో అధికారంలో ఉన్న వైసిపిపార్టీ 14వ వసంతంలోకి అడుగు పెట్టింది ఈ సుదీర్ఘ ప్రయాణంలో జగన్ వెంట నడిచిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.. 2010 నవంబర్ 29న జగన్కాంగ్రెస్ పార్టీని వీరి ఎంపీ పదవికి రాజీనామా చేసి వైయస్సార్ ఆశయాల వైపుకు అడుగులు వేశారు.. 2011..12 న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆవిర్భవించారు.. ఈ 13 ఏళ్లలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని పార్టీని మరి నడిపించారు.. వైసీపీ పార్టీతో కలిసి నడిచేందుకు ఎంత మేలులలో కూడా వచ్చారు.తన తండ్రి రాజ శేఖర్ రెడ్డి అడుగుజాడలలోని చాలామంది నడిచిన ఎమ్మెల్యేలను ముందుకు నడిపించడానికి జగన్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. 2019లో జనం తిరుగులేని మెజార్టీతో వైయస్సార్ పార్టీ ఒక చరిత్రను సృష్టించారు. ఎన్నడూ లేని విధంగా 175 అసెంబ్లీ 25 పార్లమెంటు స్థానాలలో.. 151 ఎమ్మెల్యేలు 22 లోక్సభ సీట్లను తెలుసుకొని ఒక ప్రభంజనం సృష్టించారు.. ఈసారి అంతకుమించి 175 కు 175 స్థానాలతో కొట్టాలని టార్గెట్లో సీఎం జగన్ ముందుకు వెళుతున్నారు.. వై నాట్ 175 వన్ టు టార్గెట్ తోనే ముందుకు వెళుతున్నారు. ప్రస్తుతం మేనిఫెస్టో కోసం అందరూ ఎదురుస్తున్నారు.

# చంద్రబాబును ఇబ్బంది పెడుతున్న జగన్ లెక్కలు..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 12):** ఏపీ సీఎం జగన్ ఈ సారి కొత్త పంథాని ఎంచుకున్నారు ఎప్పుడూ ప్రత్యర్థులను విమర్శించే ఆయన ఈ సారి లెక్కలతో సహా ప్రజలకు తాను అందించే సంక్షేమ పథకాలను వివరించారు.తాము వస్తే ఏం చేస్తామో చెప్పిన జగన్.. తన పథకాలకు అయ్యే ఖర్చు.. టీడీపీ పథకాలకు ఎంత ఖర్చు అవుతుందో వివరించే ప్రయత్నం చేశారు. బాపట్ల జిల్లాలోని మేదిరి మట్లలో వైసీపీ నాలుగో సిద్ధం సభను నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏదీ చేయలేదని.. ఏనాడు మ్యానిఫెస్టోని అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు సున్నా అని.. దాని పక్కన ఎన్ని పార్టీలు కలిపినా సున్నా విలువ మారదని ఎద్దేవా చేశారు. 2014లో రైతులకు రుణమాఫీ పై తొలి సంతకం, డ్వాక్రా సంఘాల రుణమాఫీ, ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయడం, ఇంటికో ఉద్యోగం.. ఇవ్వలపకోతే. నిరుద్యోగ భృతి కింది రూ.3వేలు ఇలా చెప్పిన ఏ హామీని అమలు చేయలేదని తూర్పారపట్టారు. 2024 ఎన్నికల తర్వాత ఏర్పడే ప్రభుత్వం కూడా తాము అమలు చేసిన ఎనిమిది పథకాలను కొనసాగించాల్సి ఉంటుందని వివరించారు. 66లక్షల పెన్షన్లకు రూ.24 వేల కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు రూ.11 వేల కోట్లు, రాయితీ బియ్యం ఇచ్చేందుకు రూ.4600 కోట్లు, ఆరోగ్య శ్రీ కింద రూ.4400 కోట్లు, విద్యా దీవెన, వసతి దీవెన కింద రూ.5వేల కోట్లు, ఇలా పలు పథకాలకు రూ.52,700 కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. అలాగే చంద్రబాబు చెబుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే ఏడాదికి రూ.83,317 కోట్లు అవసరం అవుతాయని తెలిపారు. ఏడో హామీకి రూ.87 వేల కోట్లు కావాలి. ఇవన్నీ ఎక్కడ నుంచి తీసుకు వస్తారో చెప్పడం లేదని విమర్శించారు. తాను ఈ 58 నెలల కాలంలో 138 సార్లు బటన్ నొక్కి రూ.3.78లక్షల కోట్లు పేదల ఖాతాల్లోకి డబ్బు జమ చేశానని వివరించారు. తాను మాట ఇస్తే తగ్గేవాడిని కాదని.. 99 శాతం హామీలు అమలు చేశామని.. అందుకే మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

# పార్టీల పొత్తుపై పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 12):** టీడీపీ, బీజేపీతో పొత్తుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను తీసుకున్న సీట్లు తక్కువా.. ఎక్కువా.. అనేది పక్కన పెట్టండి. జనసేన, టీడీపీ, బీజేపీలు 175 స్థానాల్లో పోటీ చేస్తున్నాయని భావించాలి. జగన్ అధికారంలో ఉండకూడదు. ఒక్కడి దగ్గర ఇంత సంపద ఉండకూడదు. జగన్ అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికే కాదు.. దేశానికే ముప్పు. ఏపీలో జగన్ పోవాలి.. భీమవరంలో గ్రంధి శ్రీనివాస్ పోవాలి. వ్యూహం నాకొదిలేయండి. టైమింగ్ నాకొదిలేయండి. వాళ్లను వ్యూహం సినిమా తీసుకోమనండి.. మనం వ్యూహం వేద్దాం. ఏపీనే కాపాడుకునేవాడిని.. భీమవరాన్ని కాపాడుకోలేనా..?" అని జనసేనాని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సహా పలువురు నాయకులు మంగళవారం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ఎన్నికల్లో భీమవరంలో పోటీ చేస్తే.. బంధుత్వాల పేరుతో ఇబ్బంది పెట్టారు. యుద్ధం చేయనీకుండా నాకు సంకెళ్లు వేశారు. భీమవరంలో కంటే పులివెందులలో పోటీ చేసి ఉంటే బాగుండేదని అనుకున్నా. పులివెందుల్లో పోటీ చేసి ఓడిపోయి ఉన్నా.. నేను బాధపడేవాడిని కాదు. సీట్లు తగ్గిపోయాయని కొందరు బాధపడుతున్నారు. కానీ గతంలో నా ఒక్క సీటు గెలిచి ఉంటే.. ఇవాళ పరిస్థితి వేరేగా ఉండేది. గతంలో జరిగిన తప్పిదాలకు నేను పరిహారం కడుతున్నాను.ఇవాళ నవశకం ప్రారంభించాం. భీమవరంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి.. పొత్తులను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన వ్యక్తి అయ్యారు. గత ఎన్నికల్లో భీమవరం నుంచి నేను ఓడిపోతే.. నాపై పోటీ చేసిన రామాంజనేయులు చాలా బాధపడ్డారు. భీమవరంలో పార్టీ కార్యాలయం పెట్టుకోవడానికి కూడా స్థలం ఇవ్వకుండా ఎమ్మెల్యే గ్రంధి అడ్డుకున్నారు. నేను పార్టీ కార్యాలయం పెట్టుకోవడానికే గ్రంధి శ్రీనివాస్ అడ్డుకున్నారంటే.. ఎంత రౌడీయిజం చేస్తున్నారో అర్థం చేసుకోవాలి.గ్రంధి శ్రీనివాసును అక్కడి నుంచి తరిమేయాలి. గ్రంధి భీమవరంలో చాలా మందికి బంధువే. మన కులస్తుడని గ్రంధిని వదిలేయాలా..? ఓ వీధిరౌడీని ఎమ్మెల్యే చేయడం వల్ల భీమవరంలో నిమ్మకాయ షోడా అమ్ముకునే వ్యక్తిని కూడా బెదిరించే పరిస్థితి వచ్చింది. తన డ్రైవరును చంపి డోర్ డెలివరి చేసిన అనంతబాబు మన కులస్తుడేనని వదిలేస్తామా..?జైలుకెళ్లిన అనంతబాబు బెయిల్ మీద వస్తే.. బాస్ ఈజ్ బ్యాక్ అనడం కరెక్టేనా..? పార్టీ పెట్టడానికి సొంత అన్నను కూడా కాదని వచ్చాను. అందుకే రామాంజనేయులను పార్టీలోకి ఆహ్వానించాను. వచ్చే ఎన్నికల్లో జనసేన భీమవరాన్ని కొట్టి తీరాలి. భీమవరంలో జనసేన గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. భీమవరాన్ని నేను వదలను" అని పవన్ కల్యాణ్ అన్నారు.పవన్ కల్యాణ్‌పై మళ్లీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు.. ఈసారి ఏమన్నారంటే? భీమవరం స్థానం నుంచి తాను అభ్యర్థిని కాను.. పవనే అభ్యర్థి అని పులపర్తి రామాంజనేయులు అన్నారు. ప్రజల కోసం తపన పడే ఏకైక నాయకుడు పవన్ అని, ఆయన ఆశయాలకు ఆకర్షితుడనై జనసేనలో చేరినట్టు చెప్పారు. మంచి వాళ్లు రాజకీయాల్లోకి రావాలపొ సమాజం కోసం త్యాగాలు చేసిన నేత పవన్ అని ప్రశంసించారు. పవన్ వల్లే టీడీపీతో బీజేపీ జతకట్టిందని.. ప్రాణం ఉన్నంత వరకు పవన్ కల్యాణ్ వెంట ఉంటానని చెప్పారు. 2029 ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.

# నూతన నంద్యాల టౌన్ వెండింగ్ కంపెనీ ఏర్పాటు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** నూతన నంద్యాల టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అని టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు..చిరు వ్యాపారులకు సంబందించిన సమస్యలు మరియు వారి అభివృద్ధి ,సంక్షేమ పథకాలు గురించి తోడ్పాటును అందించడం కోసం ఈ టౌన్ వెండింగ్ కమిటీ పనిచేస్తుంది.స్ట్రీట్ వెండర్ వెల్ఫేర్ ఆక్ట్ 2014 రూల్ నెంబర్ 38 ప్రకారం ఈ టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ టౌన్ వెండింగ్ కమిటీ నందు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి చైర్మన్ గాను , మెప్మా సి.యం.యం విజయ భాస్కర్ రెడ్డి కన్వీనర్లు గా ఉంటూ సభ్యులుగా టౌన్ ప్లానింగ్ అధికారి,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,ఒక బ్యాంక్ మనేజర్,లీగల్ ఒపీనియన్ అడ్వ కేట్



,లతో పాటు ముగ్గురు చిరు వ్యాపారులు 1.సత్య నారాయణ .2 మదార్ వలి,3. అన్వర్ భాష మరియు చిరు వ్యాపారులు అభివృద్ధి సంక్షేమ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ అధినేత అల్ మదద్. ఫౌండేషన్ చైర్మన్ ఆకుమళ్ల రహీమ్ తదితరులు టౌన్ వెండింగ్ కమిటీ నందు సభ్యులుగా కొనసాగుతారని టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ అకుమల్లా రహీమ్ మాట్లాడుతూ నంద్యాల చిరు వ్యాపారులు అనగా తోపుడు బండ్లు, బుట్టలల్లో వ్యాపారం చేసుకునే వారు, రోడ్డు పక్కన ఫుట్పాత్ లపై వ్యాపారం చేసుకునే వారు మరియు ద్విచక్ర వాహనాల పై వ్యాపారం చేసుకునే ప్రతి వ్యాపారి కూడా చిరు వ్యాపారులు గా భావించాలని తెలుపుతూ నంద్యాల పట్టణలోని ఏ చిరు వ్యాపారులు కి ఏ సమస్యా వచ్చిన కమిటీ దృష్టికి తీసుకొస్తే వారి సమస్యలను పరిష్కరించడానికి మేము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# జొన్నలు కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోండి

**- ప్రభుత్వ అనుమతి రాగానే మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు**

**- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో జొన్నలు కొనుగోలుకు సంసిద్ధత ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మార్క్ఫెడ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు సంసిద్ధత ప్రణాళికపై మార్క్ఫెడ్, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి రాగానే మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. 5 ఎకరాల్లోపు ఉన్న సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యతనిచ్చి సివిల్ సప్లైస్ ద్వారా



ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో 14,850 మెట్రిక్ టన్నుల వరకు మహేంద్ర వెరైటీ సి-43 జొన్నలు క్వింటాలు ధర 3,180 రూపాయలకు కొనుగోలు చేసే అవకాశం ఉందని ఈ మేరకు గడివేముల, వెలుగోడు, పాములపాడు, నంద్యాల, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, గోస్పాడు, బండి ఆత్మకూరు మండలాల రైతుల నుండి జొన్నలు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. తొలుత రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన గన్ని బ్యాగులు మార్క్ ఫెడ్ సరఫరా చేయాలని ప్రైవేట్ బ్యాగులకు అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రక్ లో లోడ్ చేసే హమాలి ఖర్చులను రైతులే భరించాల్సి ఉంటుందన్నారు.రైతుల నుండి కొన్న సరుకులను ఎస్డబ్ల్యూసి, సిడబ్ల్యూసి, మార్క్ఫెడ్ గోడౌన్ లలో భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని జెసి ఆదేశించారు.ఈ సమావేశంలో మార్క్ఫెడ్ డియం నాగరాజు, సివిల్ సప్లైస్ డిఎం రాజు నాయక్, వ్యవసాయ శాఖ ఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె సిఎం పర్యటనకు విజయవంతం చేయండి

**- అధికారులను ఆదేశించిన**

**జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 14వ తేదీ బనగానపల్లె పట్టణ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సియం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ప్రవీణ్ కుమార్, డిఆర్ఓ పద్మజ, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బనగానపల్లె పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టడంతో పాటు దారికి అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని డిపిఓ, బేతంచర్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేయకుండా వాటరింగ్ పెద్దఎత్తున చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సభా ప్రాంగణం వద్ద మూడు జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. గ్రీన్ రూమ్, సభా వేదిక, విజిటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలలో కల్తీ లేకుండా జాగ్రత్తగా చెక్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభా వేదిక ప్రాంతంలో ప్రాపర్ గా త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సీఎం పర్యటించే ప్రదేశంలో పూలు, అరటి తోరణాలతో అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ, పశు సంవర్ధక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర రెడ్డి, మిరియాల దాసు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్టీవో శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, సంబంధిత జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవనగర్‌లోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ను బీఎస్ఎఫ్ అదికారులతో కలసి పరిశీలించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన 3 టౌన్ ఇన్స్పెక్టర్

**- సుమారు 60 మందితో ఫ్లాగ్ మార్చ్,**

**రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహణ**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు, నంద్యాల డీఎస్పీ ఏ న్. రవీంద్రనాథ్ రెడ్డి సూచనలతో ఉదయం నంద్యాల టౌన్ లోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని విసీ హాస్టల్,చైతన్య,స్కూల్ మొదలగు ప్రాంతాలలో నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహులు ఆద్వర్యంలోసుమారు 60 బి ఎస్ ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో మరియు టౌన్ పోలీస్ సిబ్బందితో కలిసి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను సందర్శించి ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు కవాతు (ఫ్లాగ్ మార్చ్ ) నిర్వహించారు.అనంతరం దేవనగర్,వి సి కాలనీలోని రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ఇద్దరు వైకాపా ఎమ్మెల్సీలపై వేటు

**- సి రామచంద్రయ్య, వంశీకృష్ణలపై అనర్హత**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 12):** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఇద్దరు ఎమ్మెల్సీలపై శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అనర్హత వేటు వేశారు. వైసిపి నుంచి ఎన్నికైన ఎమ్మెల్సీలు వంశీకృష్ణ యాదవ్, సి రామచంద్రయ్య పార్టీ ఫిరాయించారు. వంశీకృష్ణ యాదవ్ జనసేనలో చేరగా, రామచంద్రయ్య టిడిపిలో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని వైసిపి శాసనమండలి విప్‌లు మురళీధర్, లేళ్ల అప్పిరెడ్డి మండలి కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ఇటీవలే వారికి నోటీసులిచ్చి వ్యక్తిగతంగా విచారణ జరిపారు. అనంతరం మంగళవారం పార్టీ ఫిరాయింపుల చట్టం ఆధారంగా వారిని అనర్హులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల టిడిపిలో చేరిన నలుగురు వైసిపి ఎమ్మెల్యేలను, వైసిపిలో చేరిన నలుగురు టిడిపి ఎమ్మెల్యేలను కలిపి మొత్తంగా ఎనిమిది మంది ఎమ్మెల్యేలను శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం అనర్హులుగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఎట్టకేలకు డిఎస్సీ షెడ్యూల్ మార్పు

**- హైకోర్టు ఆదేశాలతో మార్చిన ప్రభుత్వం**

**- మార్చి 30 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహణ**

**- వెల్లడించిన మంత్రి బొత్స సత్యనారాయణ**

**ఆంధ్ర ప్రగతి/విజయవాడ(మార్చి 12):** రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డిఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్ లో మార్పులు చేసినట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. డిఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి 25 వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. ముందు ప్రకటించిన ప్రకారం ఈ నెల 15 వ తేదీ నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల ఈ పరీక్షలను మార్చి 30 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తున్నామని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించేలా టైం టేబుల్ ను రూపొందించామన్నారు. డిఎస్సీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డిఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్ లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు. సెంటర్లను ఎంపిక చేసుకోడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్లు ద్వారా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నామని, హాల్ టిక్కెట్లను మార్చి 25 వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని



తెలిపారు. నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఏపీ డీఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉండగా.. మార్పు చేయాలని హైకోర్టు ఆదేశించింది. డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డీఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు. ÷ఖఎస్సీ పరీక్ష కోసం అభ్యర్థులు పరీక్ష కేంద్రాలు ఎంపిక చేసుకోవడం కోసం మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా మార్చి 25 నుంచి హాల్‌టిక్కెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు మంత్రి తెలిపారు. మారిన షెడ్యూలుతో అభ్యర్థులకు పరీక్షలకు ప్రిపేర్ అవకాడానికి మరింత సమయం లభించిందని, అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(÷ఉ÷), పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్(ఖఉ÷), ప్రిన్సిపల్ పోస్టులకు ఆంగ్ల భాష ప్రావీణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకూ స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజీటీ, వ్యాయామ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలు ఉంటాయి. అభ్యర్థులు మార్చి 20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థులు వెబ్ ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 25 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పిస్తారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమైతే మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో షెడ్యూలును ప్రభుత్వం మార్చింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల పట్టణంలో ఘనంగా వైఎస్ఆర్సిపి 14వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ఆర్ మరణం తర్వాత వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి వేసిన బాటలో మనమంతా ఐకమత్యంగా కలసి పయనించి 14 వ వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముందుగా డా. వైయస్సార్ చిత్రపటానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి,ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. నాడు పావురాల గుట్టలో దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి దురదృష్టకర పరిస్థితిలో మృతి చెందడం అందరిని కలచివేసిందన్నారు. తండ్రి మరణాంతరం తనయుడు జగన్మోహన్ రెడ్డి కృంగిపోకుండా తండ్రి గౌరవాన్ని నిలబెట్టేందుకు ఒంటరిగా ప్రస్తానాన్ని, పోరాటాన్ని ప్రారంభించారన్నారు. జగన్మోహన్ రెడ్డి వేస్తున్న బాటలో మనమంతా అడుగు వేస్తూ రానున్న ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలని కోరారు. అందరి అభిమానం, కృషి, ప్రేమ, ఆప్యాయత, పట్టుదల జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి ఎంతో అవసరం అన్నారు. ఎన్నికలకు కేవలం 40 నుండి 45 రోజులు మాత్రమే సమయం ఉన్నదని ఎవరు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, ఏమరపాటుతో ఉండరాదని హెచ్చరించారు. ప్రతి ఎలక్షన్లలో అందరూ కష్టపడాలని ప్రతిపక్షాలకు ఏ ఒక్క అవకాశం ఇవ్వకుండా విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 151 సీట్లను గెలిచి ప్రభంజనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన 175 సీట్ల విజయ లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, పోరాడాలని కోరారు. అందుకు ప్రతి ఒక్కరు మనసా, వాచా, కర్మణా వైఎస్ఆర్ పార్టీ భలోపేతానికి అన్ని విధాల అందరూ కలిసికట్టుగా నిలబడాలన్నారు. ఎన్నికలలో ప్రతివారు తామే పోటీ చేస్తున్నట్లు తలంచి పోరాడాలని పిలుపునిచ్చారు. అందరం కష్టపడదాం... కలసి పోరాడదాం.. విజయం సాధిద్దాం అని కోరారు.ఆరు నూరైనా నంద్యాలలో వైఎస్సార్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లు గెలిచి డా. వైయస్సార్ కు నిజమైన నివాళి అందించాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను పవిత్ర ఖురాన్ గా, బైబిల్ గా, భగవద్గీతగా భావించి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని, వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో 151 సీట్లు ఖచ్చితంగా దాటుతున్నామని రాష్ట్రంలో మరోసారి వైఎస్ ఆర్సిపి సునామి సృష్టింపబోతుందని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పై ప్రజలందరి ఆశీర్వాదం అభిమానం ఆదరణ అందించాలని కోరారు. ఎమ్మెల్యే గా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించి నంద్యాల నుండి జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందివ్వాలని కోరారు.ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాట్లాడుతూ... వైఎస్ఆర్సిపి 14వ ఆవిర్భావ వార్షికోత్సవ శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేశారు. దివంగత ముఖ్యమంత్రి మరణించిన తర్వాత పావురాల గుట్టలో మొట్టమొదటి బహిరంగ సభను మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడ నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేసిన తొలి అడుగులు నేడు 13 సంవత్సరాల పూర్తి చేసుకొని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టామన్నారు. నాడు కాంగ్రెస్ , టిడిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిని అనేక ఇబ్బందులకు గురిచేసి జైల్లో పెట్టి పెట్టారన్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో 2019వ సంవత్సరం ఎన్నికలలో రాష్ట్రంలో 151 సీట్లు గెలిచి అఖండ విజయం సాధించి ఒక విప్లవాన్ని తీసుకువచ్చారన్నారు. డా.వైఎస్సార్ సంకల్పాన్ని నెరవేర్చారని తెలిపారు. రాను ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి నంద్యాలలో ఎమ్మెల్యే ఎంపీ సీట్లను గెలిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్ ,రాష్ట్రబెస్ట్ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ కలాం భాష ,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, ఫామ్ షావలి, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అడ్డగళ్ల మల్లికార్జున, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టివి రమణ, నంద్యాల పట్టణ అధ్యక్షులు, నంద్యాల పట్టణ సచివాలయ కన్వీనర్లు, వైసీపీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫిట్టర్ కానీ ఫిట్టర్‌ను స్థాన చలనం కల్పించాలి


**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న నీళ్ల ట్యాంకి పరిధిలోని త్రాగు నీటి వ్యవస్థను ప్రక్షాళన చేయాలి.నంద్యాల నడిగడ్డ, హరిజనవాడ,తోట లైన్,గాంధీ చౌక్,బయటి పేట తదితర ప్రాంతాల్లో త్రాగు నీటి లో మురుగు నీరు కలవడంతో పిట్టర్ కానీ ఫిట్టర్ పర్యవేక్షణ లోపంతోనే ప్రజలకు వాంతులు, విరేచనాలు, అస్వస్థత,గర్భం పోవడం లాంటి విపరీతమైన సంఘటనలపై సమగ్ర దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో మున్సిపల్ కార్యాల యం, కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం. విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల డిమాండ్స్థానిక ఓల్డ్ టౌన్ పర్యటించిన విద్యార్థి ,యువజన ప్రజా సంఘాల నాయకులుస్థానిక నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి నీళ్ల ట్యాంకు తాగునీటి వ్యవస్థను ప్రక్షాళన చేసి ఫిట్టరు కానీ ఫిట్టర్‌కు స్థాన చలనం కల్పించాలని డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్, గిరిజన విద్యార్థి సంఘం



రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ మూడవత్ రవీంద్రా నాయక్, నంద్యాల ఎం ఎస్ పి జిల్లా నాయకులు బొచ్చు విష్ణు ఎమ్మార్పీఎస్ నంద్యాల నాయకులు చంటి మాదిగ, ఎం ఎస్ పి నాయకులు వెంకటసుబ్బన్న మాదిగ,జి.నరసింహులు మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణం ఆత్మకూరు నీళ్ల ట్యాంక్ ఫిట్టర్ పర్యవేక్షణ లోపంతో నంద్యాల నడిగడ్డ,బయట పేట, గాంధీ చౌక్ హరిజనవాడ తోట లైన్,త్రాగు నీటి లో మురుగు నీరు కలవడంతో స్థానిక ప్రజలు,పిల్లలు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురి కావడం జరిగిందని,ఒక ముస్లిం మహిళా కూడా అస్వస్థతకు గురై గర్భం కూడా పోవడం జరిగిందని, ఇంతటి పెద్ద విషయం జరుగుతున్నా కూడా అధికారులు ఎందుకు క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, సంబంధించిన ఫిట్టర్ కానీ ఫిట్టర్ ను వెంటనే అక్కడ నుంచి ట్రాన్సఫర్ చేసి ఆత్మకూరు బస్టాండ్ నీళ్ల ట్యాంకును ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం ముందు స్థానిక ప్రజలతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# బండి ఆత్మకూరు సుంకులమ్మ మొక్కుబడి కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు తులసి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/బండి ఆత్మకూరు(మార్చి 12):** బండిఆత్మకూర్ మండల కేంద్రంలోని సుంకులమ్మ గుడి దేవస్థానంలో జరిగిన మొక్కుబడి కార్యక్రమంలో హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,తాతిరెడ్డి తులసిరెడ్డి నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని సుంకులమ్మ దేవాలయంలో మొక్కుబడి చెల్లించిన రామాపురం గ్రామం చాకలి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు బంధువులు నిర్వహించిన మొక్కుబడి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుంకులమ్మ తల్లి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. సుంకులమ్మ, మారెమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మ వీరందరూ సాక్షాత్తు పరాశక్తి రూపాలే బండిఆత్మకూరు మండల కేంద్రంలో రామాపురం గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు అమ్మవారికి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు జూనియర్ న్యాయవాదులు తదితరులు విందులో పాల్గొన్నారు.



# పార్లమెంటు అభ్యర్థి అతవుల్లా ఖాన్‌కు ఘన స్వాగతం

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చ్ 12):** నంద్యాల పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో యస్.డి.పి.ఐ పార్టీ నంద్యాల పార్లమెంటు అభ్యర్థి హాఫిజ్ అతావుల్లా ఖాన్, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి లింకన్ రాజు, శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి యన్. కె. యునుస్, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫాజిల్ దేశాయ్, నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు హనీఫ్ పాల్గొన్నారు.కర్నూలులో జరిగిన యస్.డి.పి.ఐ పార్టీ సమావేశంలో యస్.డి.పి.ఐ పార్టీ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్ అధ్యక్షతనయస్.డి.పి.ఐ పార్టీ నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా హాఫిజ్ అతావుల్లా ఖాన్ గారిని ప్రకటించడం జరిగింది.నంద్యాల యస్.డి.పి.ఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నంద్యాల పార్లమెంటు అభ్యర్థి హాఫిజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ యస్.డి.పి.ఐ పార్టీ కేంద్ర అధిష్టానం తనను నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని అహర్నిశలు ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీలలో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని గెలిచినా ఓడిన ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల హక్కుల కోసం తన పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు.




# సుబ్బారెడ్డి పాలెం టిడిపి నాయకుల ఆత్మీయ కలయిక

**- మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** నంద్యాల నియోజకవర్గంలోని సుబ్బారెడ్డి పాలెం టిడిపి నాయకులతో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ సుబ్బారెడ్డి పాలెం టిడిపి నాయకులతో కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే గ్రామంలో ఉన్న వారిని టిడిపికి ఓటు వేసి గెలిపించే విధంగా చేయాలని వారిని అభ్యర్థించారు . అంతేకాకుండా చంద్రబాబు నాయుడు గారు మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 అంశాల గురించి వారికి తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామస్తులతో కలిసి టిడిపిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా సుబ్బారెడ్డి పాలెం అభివృద్ధి చేస్తామన్నారు గ్రామస్తుల అభిమానం ఆశీస్సులు తనపై ఉంచి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని



**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి 12):** మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన కొత్త పైప్ లైన్లు, ఇంటింటికీ కొళాయి పనులను మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని మంగళవారం పరిశీలించారు. వైసిపి నాయకులు బుడ్డారెడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శేఖర్ రెడ్డి, కందుల రాంభూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** క్లస్టర్ 1 ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి బిసి నాయకుడు గోవిందు నాయుడు గార్ల ఆధ్వర్యంలో క్లస్టర్ 1 బీసీ డిక్లరేషన్ మీటింగ్ నంద్యాల టీడీపీ పార్టీ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిందన్నారు బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు అనంతరం 2024 టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తామన్నారు అలాగే బీసీలు అభివృద్ధి చెందడానికి ప్రత్యేక నిధులు కేటాయించి వారికి ప్రత్యేక రాయితీలు కూడా తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలియజేశారు . అనంతరం టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అలాగే బీసీలంతా ఏకమై ఈసారి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 13 మార్చి 2024

# గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పాలకులు, అధికారులు

### - గిరిజన కుటుంబాలను ఐటీడీఏలో చేర్చాలి: సిపిఐ

**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి 12):** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న 42 కుటుంబాల గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టాలిచ్చిన వీధి రోడ్లు, వీధి కాలువలు, వీధిలైట్లు పక్కా గృహాలు, లాంటి మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, ప్రభుత్వ యంత్రాంగం గిరిజనులను ఐటీడీఏ లో చేర్పించి, మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,గిరిజనుల పట్ల,గిరిజన సంక్షేమమే మా పాలనాని గొప్పలు



చెప్పుకుంటున్నారని, దశాబ్దాలు గడుస్తున్నా మహానంది మండలంలోని అబ్బీపురం గ్రామ గిరిజనులు పూరి గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు. శ్రీశైలం నియోజవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి, గడపగడపకు పేరు మీద గిరిజన కాలనీ సందర్శించినప్పుడు, గిరిజనులు పడుతున్న ఇబ్బందులను బాధలను కళ్ళతో చూసి వారికి,ఐటీడీఏలో చేర్పిస్తానని, ఇండ్ల నిర్మాణమం, రోడ్డు నిర్మాణం, వీధి కాలువలు లాంటి అనేక హామీలు ఇచ్చి, సంవత్సరం గడుస్తున్న నేటి వరకు పట్టించుకోకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ యంత్రాంగం,గిరిజన కాలనీ సందర్శించి, ఐటీడీఏలో చేర్పించి, మౌలిక వసతులు కల్పించకపోతే, ఎంపీడీవో కార్యాలయం ఎదుట 42 గిరిజన కుటుంబాలు, అమరణ నిరాహార దీక్షకు కూర్చొని, గ్రామ సమస్య పరిష్కరించేంత వరకు ఉద్యమాలు ఆపేదెలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,సిపిఐ లక్ష్మీ దేవమ్మ,నాగమ్మ, లక్ష్మయ్య, ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, నరసింహుడు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి క్షమాపణ చెప్పాలి

**ఆంధ్ర ప్రగతి/నంది కొట్కూరు(మార్చి 12):** వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి క్షమాపణ చెప్పి ఎన్నికల ప్రచారానికి వెళ్లాలి.. కులాల కుంపటి పెడితే సహించేది లేదు... 2009లో మొదటి ఎమ్మెల్యే మాదిగనే.. అవగాహన లేకుండా కించపరిచే వ్యాఖ్యలు చేయడం తగదు ..ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు నియోజకవర్గము మాలలకు చెందినదని కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార మాట్లాడడం తగదని వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కో కన్వీనర్ లింగాల స్వాములు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజ్జి మాదిగ కాటపోగు రాజుమాదిగ, రాఘవ మాదిగ , దళిత సంఘం నాయకుడు పల్లె నాగరాజు లు డిమాండ్ చేశారు. నందికొట్కూరు పట్టణంలో మాలల ఆత్మీయ సమావేశం లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ దార చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సర్కిల్ నందు అన్ని ఎం ఆర్ పి ఎస్ సంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ దళితులలో మాలలను ఎక్కువ చేసి మాదిగ మాదిగ ఉపకులాలను ఇతర కులాల తక్కువ చేసి అన్ని కులాలను ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గతంలో అన్ని కులాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారు గెలుస్తారు కూడా అని అలా కాకుండా కులం మత్తులో వైసిపి అంటే మాలలే అని చెప్పడం సరికాదని బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన సూక్తి కులం పునాదులపై ఒక జాతిని నీతిని గాని నిర్మించలేమని ఆ మహానుభావుడు చెప్పిన సూక్తిని మరచారా అని మీరు వైసిపి పార్టీ అభ్యర్థివా లేక ఒకే కులానికి ఏజెంటువా అని నందికొట్కూరు మాలల నియోజకవర్గంగా నామకరణం చేయడం అవివేకమైన



చర్య అని నియోజకవర్గంపై రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడడం తగదని నందికొట్కూరు రిజర్వుడు స్థానంలో మొట్ట మొదటగా 2009లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందారని ఆవగాహన లేకుంటే తెలుసుకోవాలన్నారు .ఇంతవరకు ఎమ్మెల్యేలుగా ఉన్నవారు ఎప్పుడు కులాల కుంపటి పెట్టలేదన్నారు. అన్ని వర్గాలను సమానంగా చూసే వైసీపీ యువ నాయకుడు సిద్దార్థ రెడ్డి సమక్షంలో నే ఇలా మాట్లాడటం తగదన్నారు..కేవలం మాలల వీధుల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ గెలిచి చూపించాలని ఇతర కులాల మద్దతును కోరవద్దని వారన్నారు.నియోజకవర్గంలో ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఎస్సీ మాదిగల ఓట్లు 36వేల అని మాలల ఓట్లు 32వేలని చెప్పడం జరిగిందని గుర్తు చేస్తున్నాం. తక్షణమే నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పి ప్రచారానికి వెళ్లాలని లేదంటే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి సుధీర్ ధార ప్రచారాన్ని అన్ని గ్రామాలలో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం.. క్షమాపణ చెప్పకుంటే ఆందోళన లు ఉధృతం చేస్తామన్నారు. సామాజిక ఉద్యమ నమస్కారములతో.. లింగాల స్వాములు మాదిగ, విజ్జి మాదిగ, రాఘవ మాదిగ, రాజు మాదిగ.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఓడించండి.!

### - సర్పంచులకు, ఎంపీటీసీలకు, కౌన్సిలర్స్‌కు, కార్పొరేటర్స్‌కు రాజేంద్రప్రసాద్ పిలుపు

**ఆంధ్ర ప్రగతి/కడప(మార్చి 12):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మరియు సర్పంచ్ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి కడప జిల్లా, కడప పట్టణంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట "ధర్నా" నిర్వహించి అనంతరము జిల్లా కలెక్టర్ ను కలిసి సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..2 నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ– పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా "ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైయస్సార్సీపి పార్టీని ఓడించడానికి తీవ్రంగా కృషి చేయాలని – రాష్ట్రంలోని అన్ని పార్టీలకు వైయస్సార్సీపి, బిజెపి, టిడిపి, జనసేన,సిపిఎం, సిపిఐ లకు చెందిన సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు, కౌన్సిలర్ కు, కార్పొరేటర్స్ కు రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చినారు". అలాగే "ఇది చాలా తీవ్రమైన నిర్ణయం అని మాకు తెలుసు కానీ మాకు మరో దారి లేక ఈ తీవ్ర నిర్ణయాన్ని తీసుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి మా నిధులు, అధికారాలను, విధులను దొంగిలించి వేసినారు. అవి తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీల వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైఎస్ఆర్సిపి తో సహా మొదలగు పార్టీలకు చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్స్,కార్పొరేటర్స్ గత మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు" అని రాజేంద్రప్రసాద్ విమర్శించినారు. 12,918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని. మేము స్థానిక ప్రజాప్రతినిధులం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాన్ని వాళ్ళలా మా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడ్డాము. కానీ






తప్పు మాది కాదు – జగన్ ది" అని రాజేంద్రప్రసాద్ అన్నారు. " అందుకే మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజాప్రతినిధులు అన్యాయమైపోతారని, అందుకే జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి, గ్రామీణ ప్రజలకు తగిన న్యాయం చేయడానికి, మనల్ని మనం కాపాడుకోవడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని" రాజేంద్రప్రసాద్ చెప్పారు. " రెండు నెలల్లో జరగబోయే ఏపీ అసెంబ్లీ– పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీ జగన్మోహన్ రెడ్డి ని, అధికార వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన ముఖ్యంగా అధికార పార్టీ అయిన వైయస్సార్సీపి పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ తీవ్రంగా కృషి చేయాలని, మన గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాదారాలతో సహా వివరించి చెప్పి జగన్ కి వ్యతిరేకంగా మన ప్రజలతో ఓటు వేయించి ఓడించాలని "జగన్ ఓడితేనే – మన మనుగడ" అనే నినాదంతో అన్ని పార్టీల సర్పం చులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరే టర్స్ ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా తమ తమ గ్రా మాలలో,పట్టణాలలో పనిచేయాలని" రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

## శ్రీ మద్రామాయణం మానవీయ విలువలకు దర్పణం

### - డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఆంధ్ర ప్రగతి/ఆదోని(మార్చి 12):** శ్రీమద్రామాయణం మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్ద కడుబూరు మండలం, హెచ్.మురవణి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, బ్రహ్మచారి జయ దేవానంద స్వామిచే మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భజన మండ లి అధ్యక్షులు నంబి నరసింహ మూర్తి, యు. గోవిందు, వి. శ్రీశైలాచారి, యం. ఈరన్న, కె. కృష్ణ, భూమిక, హనుమంతు, వీరేశ్, జె.భూషన్, బి.గోవిందు,మల్లేశ్, చాకల కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఎస్పీని కలిసిన బిఎస్ఎఫ్ అదికారులు



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 12):** నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు బిఎస్ఎఫ్ కలుసుకొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ బిఎస్ఎఫ్ అదికారులతో జిల్లా బౌగోళిక పరిస్థితులు, జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లగురించి అక్కడ నెలకొన్న పరిస్తుల గురించి వివరిస్తు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడుటకు మీవంతు సహకారం అందించాలని తెలియజేయడం జరిగింది. అనంతరం వారికి, వారి సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొని ఏదైనా సమస్య ఉంటే తనకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ చంద్రబాబు, బిఎస్ఎఫ్ ఎస్పీ శ్యామ్ అడిషనల్ ఎస్పీ నీరజ్ పాల్గొన్నారు.

## అందరి అజెండా నంద్యాలలో టిడిపి జెండా ఎగరవేయడమే : టిడిపి నాయకులు



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చ్ 12):** టీడీపీ అధిష్టానం ఆదేశాలతో మంగళవారం మాజీ మంత్రివర్యులు టిడిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నేత ఏవీ సుబ్బారెడ్డి స్వగృహంలో నందు టీడీపీ జిల్లా అద్యక్షులు మల్లెల రాజశేఖర్ అధ్యక్షతన, మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివనాగిరెడ్డిలు హాజరై భవిష్యత్ కార్యాచరణకై చర్చించారు . నంద్యాలలో టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ను గెలిపించడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు.

